నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | అక్టోబర్ 12, 2024 | www.navatelangana.com

చిరుజల్లు.. గుండెజల్లు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలో కురుస్తున్న చిరు జల్లులకు రైతులు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం కురిసిన చిరుజల్లులకు చేతి కొచ్చిన పంటలు ఎక్కడనష్టపోతాయో అని భయాందోళనకు గురైయ్యారు. ఇప్పటికే సోయా బిన్, మొక్క జొన్న, వరి చేతికొస్తున్నాయి. ఒక వేళ భారీ వర్షం కురిస్తే.. తీవ్ర నష్టం వాటిల్లే అవకాశముంది.


కోసిన ధాన్యం ఆరబోత

బంతికి భలే గిరాకి

- కిలో రూ.80 పలుకుతున్న ధర

నవతెలంగాణ-మద్నూర్

దసరా పండుగ వేళ.. బంతిపూలకు డిమాండ్ నెలకొంది. జిల్లా కేంద్రంతో పాటు మండలాల్లో విక్రయాల సెంటర్‌లు వెలిశాయి. కిలో పువ్వులు 80 ధర పలుకుతుంది. బంతిపూల ధర మామూలుగానే ఉన్నట్లు కొనుగోలు దారులు పేర్కొంటున్నారు. గతంలో వందరూపాయలకు పైగా పలికేదని, ప్రస్తుతం కొద్దిమేర అందుబాటు ధరలో ఉన్నట్టు చెప్తున్నారు.


బంతిపువ్వులు కొనుగోలు చేస్తున్న పలువురు




పల్లెల్లో తియ్యటి విషం

- తీపి వెనుక చేదు నిజం
- కొత్త రంగులు.. వింత పేర్లు
- ఇదీ పలు రాజస్థాన్ స్వీట్స్ దుకాణాల తీరు
- పండుగ వేళ.. జోరుగా విక్రయాలు
- ఫిర్యాదు చేస్తేనే తూతూమంత్రంగా తనిఖీలు

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

అద్దాల గదుల్లో మిఠాయిలు నోరు ఊరించే విదంగా ఉంటాయి. రంగులు, రసాయనిక పదార్థాలతో ఏర్పడిన మిఠాయిలు దగదగా మెరుస్తాయి. తక్కువ పాలు.. ఎక్కువ పాల ఉత్పత్తులు, పాలు లేకుండానే పాల ఉత్పత్తులు, పశువులు కూడా తినని పదార్థాలతో పిండి వంటలు తయారు చేసి అద్దాల గదుల్లో పెట్టి విక్రయాలు జోరుగా చేస్తున్న వైనం. స్వీట్స్, పిండి వంటల కోసం నాసిరకం ముడి పదార్థాలు. మోతాదుకు మించి రంగుల వినియోగం, ఎఫ్ఎస్ఎస్ఏఐ' అనుమతి లేకుండానే విక్రయాలు.. కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ పరిధిలో మారుమూల మండల కేంద్రాల్లో సైతం గుజరాత్, మహాదేవ్, రాజస్తాన్ పేర్లతో స్వీట్ దుకాణాలు వెలిశాయి. మూడు పువ్వులు ఆరు కాయలతో వర్ధిల్లుతున్నాయి.

బాన్సువాడ డివిజన్ పరిధిలోని బీర్కూర్ మండలంలో మూడు, నసురుల్లాబాద్ మూడు బాన్సువాడ గ్రామీణంలో మూడు బాన్సువాడ పట్టణంలో ఎనిమిది రాజస్థాన్ స్వీట్స్ దుకాణాలు వెలిశాయి. ఈ స్వీట్స్ దుకాణాల్లో మిఠాయిలతో పాటు వివిధ రకాల శనగ పిండితో చేసే కార, బొంది, సమోసా, పాపిడి, ఇతర పిండి వంటలను చేస్తారు. ఈ పిండి మంటలకు ఉపయోగించే శనగ పిండి కాదు. పశువులు కూడా తినని కేసరి పప్పు, ఫ్యాక్టరీలో దొరికే బూడిద, రసాయనాలు కలిపి పిండి తయారు చేస్తారని సమాచారం. ఈ పిండి కిలో 30 నుంచి 40 రూపాయలకు కొనుగోలు చేసి వీటితో స్వీట్స్ దుకాణాల్లో పిండి వంటలు చేసి విక్రహిస్తున్నారని స్వీట్స్ దుకాణాల్లో పని చేసిన కార్మికులు తెలిపారు.

అద్దు అదుపూ లేకుండా విక్రయాలు

అక్కడి దృశ్యాలు చూస్తే జీవితంలో మరెప్పుడూ స్వీట్లు తినకూడదనేంత దారుణ పరిస్థితులు. ఇక తూకాల్లో మోసాలైతే కొలతలకు అందనంత. బాన్సువాడ డివిజన్ పరిధిలోని బీర్కూర్ మండల కేంద్రంలో గత నెల 27వ తేదీన ఓ స్వీట్ దుకాణంలో ఉన్న స్వీట్స్ కుళ్లిపోయి ఉండడం ఇతర పిండి పదార్థాలలో దుర్వాసన రావడంతో గ్రామస్తులు షాప్ యజమనితో గొడవ పెట్టుకున్నారు. అధికారులకు పిర్యాదు చేశారు. ఫుడ్ ఇన్స్ స్పెక్టర్, స్థానిక తహశీల్దార్‌లు కుళ్లిపోయిన సీట్లను దుకాణంలో పరిశీలించారు. చెడిపోయిన వస్తువులను చూసి అధికారులు నివ్వర పోయారు. షాపు యజమాని ఆగ్రహం వ్యక్తం చేస్తూ హెచ్చరించి వెళ్లిపోయారు. అలాగే బాన్సువాడ పట్టణంలోని స్వీటు దుకాణాల అక్రమాలు అంత ఇంత కాదు ప్రధాన రహదారికి ఇరువైపులా వెలసిన స్వీట్ దుకాణాల్లో నాసిరకం వస్తువులతో స్వీట్లు తయారీ చేస్తున్నట్లు ఆరోపణ రావడంతో స్వీటు దుకాణంలోనూ విజిలెన్స్ అధికారుల దాడులు నిర్వహించి నామమాత్రపు జరిమానా వేసి వదిలేశారు.


తనిఖీలు చేపట్టిన అధికారులు(ఫైల్)

అద్దాల మేడలో విషపు మిఠాయిలు

'రండి బాబు రండి.. ఇంటిల్లి పాదీ చక్కటి మిఠాయిలను ఆరగించండి. విభిన్న రంగుల్లో రకరకాల స్వీట్స్ మా వద్ద లభిస్తాయి' అంటూ బాన్సువాడ డివిజనలో ప్రముఖ స్వీట్స్ దుకాణాల వద్ద బోర్డులు వెలిశాయి. పెద్ద పెద్ద స్వీట్స్ దుకాణాల్లో నాణ్యత బాగానే ఉంటుందని.. రుచి, శుచి గురించి కూడా ఆలోచించాల్సిన పనిలేదని ప్రజలు కూడా భావించి.. స్వీట్ల కోసం ఆ షాపుల వద్ద క్యూ కడుతున్నారు. కానీ స్వీట్ల తయారీకి వినియోగించిన పదార్థాల నాణ్యత తీసికట్టని.. బొద్దింకలు, సాలీడులు, ఇతర క్రిమికీటకాలు కూడా స్వీట్లను నిల్వ చేస్తున్న అద్దాల గదిలోనే ఉంటున్నాయనే విషయం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు తెలిసినా పట్టించుకోరని జగమెరిగిన సత్యం. మూడు మాసాలకు ఒక్కసారి వచ్చి వారికి ఇవ్వలసిన మామూలు తీసుకొని వెళ్తారని ఆరోపణ. శనగ పిండి, పెసర పిండి, కంది పిండి వంటి వాటిలో కేసర పప్పు లేక ఎర్రపప్పు పిండిని కల్తీ చేస్తారు. దీనివల్ల పక్షవాతం, బెరిబెరి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు సూచిస్తున్నారు.

బలహీనతను ఆసరా చేసుకుని

ఆత్మీయులకు స్వీట్స్ అందించాలనే సాంప్రదాయంతో మిఠాయి దుకాణాలకు వెళ్లి, వాటి నుంచి స్వీట్ల రూపంలో నిత్యం వందల కేజీల్లో అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారు. విజిలెన్స్, ఆహార కల్తీ నిరోధక శాఖల అధికారులు తరచూ దాడులు చేస్తేనే దుకాణదారుల మోసాలకు కొంత వరకైనా అడ్డుకట్ట పడుతుందని వినియోగదారులు కోరుతున్నారు.


శనివారం గుడారాలు తొలగించడంతో మిగిలిన ఆనవాళ్లు



- రాత్రికి రాత్రే గుడారాలు మాయం
- కృత్రిమ రాళ్ల వ్యాపారం కామన్ అంటున్న వ్యాపారులు
- అధికారుల ఉదాసీనతతోనే జంప్
- సాధు జంతువుల హింస, విషపూరిత మాంసంపై ప్రజాసంఘాల ఆగ్రహం

ఆపరేషన్ 'జంప్'

నవతెలంగాణ-నవీపేట్

జిల్లాలో సంచలనంగా మారిన కృత్రిమ మేకల రాళ్ల వ్యాపారంపై అధికార యంత్రాంగం ఉదాసీనత చూపడంతో రాత్రికి రాత్రే మేకలతో సహ గుడారాలు మాయం అయ్యాయి. ఆపరేషన్ 'గోట్' అనే శీర్షికన నవతెలంగాణలో గురువారం వార్త ప్రచురితం కావడంతో శుక్రవారం మండల పశు వైద్యాధికారులు నరేందర్ రెడ్డి, రతన్, పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్ గుడారాల వద్దకు వెళ్లి మేకలను పరిశీలించిన విషయం విధితమే. అనుమానాస్పదంగా మేకల పొట్ట భాగంలో కుట్లు కనిపించడంతో అక్కడ ఉన్న సుమారు 15 మేకలకు ట్యాగ్‌ను అమర్చి దసరా పండుగకు విక్రయించకుండా సోమవారం వరకు అమ్మకాలు జరపవద్దని వ్యాపారాలను ఆదేశించి వచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా రెండు గుడారాల్లో వందకు పైగా మేకల్లో రాళ్లను పెంచుతుండగా.. అవి గుట్ట ప్రాంతంలో మేతకు వెళ్లడంతో ఇటీవల ఆపరేషన్ చేసి గుడారాల్లో ఉన్న మేకలకు మాత్రమే ట్యాగులు అమర్చి ఉదాసీనతగా వ్యవహరించడంతో కేటుగాళు రాత్రికి రాత్రే గుట్టుచప్పుడు కాకుండా మేకలతో సహ గుడారాలను ఎత్తేశారు. మేకలకు ఆపరేషన్ చేసే వైద్యులు మేకలలోని రాళ్లను కొనే వ్యాపారులకు సమాచారం అందడంతో వారి గుట్టురట్టవుతుందనే అనుమానంతోనే రాత్రికి రాత్రే పరారయ్యారని తెలుస్తోంది. మేకలలోని కృత్రిమ రాళ్ల వ్యాపారం నవీపేట్ మండలంలోనే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని అందుకే ముందు జాగ్రత్త చర్యగా గుడారాలను తొలగించి అధికారుల ఆదేశాలను బేఖాతరు చేసి పరారయ్యారని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా రెవెన్యూ, అటవీ, పశుసంవర్ధక పోలీస్ శాఖలు స్పందించి సాధు జంతువులను హింసిస్తూ అడ్డదారులలో దర్జాగా మేకలలో కృత్రిమ రాళ్లను తయారు చేయడమే కాక విషపూరిత మాంసాన్ని విక్రయిస్తూ చేపడుతున్న అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్ డిమాండ్


మాట్లాడుతున్న వెంకట్‌గౌడ్

నవతెలంగాణ-గాంధారి

ఇండ్లు లేని నిరుపేదలకు, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. గాంధారి మండల కేంద్రంలో శుక్రవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేకమందికి పేదలకు ఇండ్లు లేవని ఇళ్లస్థలాలు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని లేకుంటే పార్టీ ఆధ్వర్యంలో పేదప్రజలతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసాను వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా ఎకరాకు 7500 చొప్పున ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే రైతు భరోసా జమ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రైతురుణమాఫీని రైతులందరికీ అమలు చేయాలని కోరారు. అనేక కొర్రీలు పెట్టడంతో చాలా మంది రైతులు రుణమాఫీకి దూరమయ్యారని, బ్యాంకర్‌ల కండీషన్‌లతో, సొసైటీ అధికారుల తప్పిదాలతో రుణమాఫీకి దూరమైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

పార్టీ శాఖ ఎన్నిక

అనంతరంగా పార్టీ గాంధారి శాఖను ఎన్నుకున్నారు. పార్టీ గాంధారి శాఖ కార్యదర్శిగా సరాఫ్ కిసాన్ రావును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కమ్మరి సాయిలు, మధు, రాములు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'లింగనిర్ధారణ' గుట్టురట్టు

- విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు చేపట్టిన పోలీసులు
- ముఠా సభ్యుల అరెస్టు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ సింధుశర్మ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా లింగనిర్ధారణ పరీక్షలకు అడ్డాగా మారిందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఓ ఆస్పత్రిలో పరీక్షలు చేస్తుండటంతో సీజ్ చేశారు. కాగా తాజాగా రాజంపేట్ మండలంలో

కామారెడ్డి జిల్లాలోని రాజంపేట మండలంలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠా సభ్యులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మట్లాడుతూ గురువారం రాజంపేట్ మండల కేంద్రానికి చెందిన బల్ల రవీందర్ అనే వ్యక్తి తన ఇంటి యందు చట్టవిరుద్ధ చర్యలైన లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నాడని సమాచారం మేరకు సిసియస్ పోలీసులు రాజంపేట్ పోలీసులతో కలిసి ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించారు. సోదాల నిర్వహిస్తున్న సమయంలో సిద్దిపేట్ జిలా వర్గల్‌కు చెందిన మహిళకు లింగనిర్ధారణ చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారన్నారు.

బల్ల రవీందర్ గతంలో రాజంపేట్ నందు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, కామారెడ్డి నందలి కౌసల్య ఆసుపత్రిలో స్కానింగ్ విభాగంలో పనిచేసేవాడు. 2021లో కౌసల్య హాస్పిటల్ సీజ్ అవ్వడంతో అతను వేరే అక్రమ మార్గాలను ఎంచుకొని ఎలాగైనా డబ్బులు సంపాదించాలని ఆన్‌లైన్‌లో అల్ట్రా సౌండ్ స్కానర్ గురించి తెలుసుకొని వారిని సంప్రదించి బల్ల రవీందర్ వద్ద అవసరమగు అనుమతులు లేకపోవడంతో ఎక్కువ డబ్బులు డిమాండ్ చేసి అల్ట్రా సౌండ్ స్కానర్‌ను అమ్మినారు. దీనిని బల్ల రవీందర్ ఎవరికి అనుమానం రాకుండా తన ఇంటి యందు ఉంచి తనకు తెలిసిన వారి నుంచి ప్రచారం చేయించుకుంటూ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్టు తెలిపారు.


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సింధు శర్మ

రవీందర్‌తో పాటు ఈ కేసులో సంబంధం ఉన్న మరో నలుగురు ఉన్నారని, ఎ-2, ఆంధ్ర ప్రదేశ్ లోని విజయవాడ అర్బన్ గాంధీనగర్‌కు చెందిన కొట్టాల సాంసంగ్ పోటల సాంసంస్, ఏ3 కృష్ణా జిల్లా ప్రకాష్ నగర్ లోని సుందరయ్య నగర్ కాలనీకి చెందిన చింతలపూడి దుర్గాప్రసాద్, ఏ4 కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పీఎంహెచ్ కాలనీకి చెందిన బోయిని యాదగిరి, ఏ5 దోమకొండ మండలం గొట్టుముక్కల గ్రామంలో ఆర్ఎంపి గా విధులు నిర్వహి స్తున్న కామారెడ్డి మండలంలోని నరసన్న పల్లి, గ్రామానికి చెందిన భిక్కీ ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వీరిలో ఏ1 రవీందర్ పరీక్షలు నిర్వహిస్తుండగా, ఏ2, ఏ3 అల్ట్రా సౌండ్ మిషన్ విక్రయించారని, ఏ4, ఏ5లు గర్భిణీ మహిళలను, తెలిసిన వారిని లింగ నిర్ధారణ పరీక్షలు చేయిస్తామని తీసుకువస్తున్నట్టు తెలిపారు. ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. వీరి నుంచి అల్ట్రా సౌండ్ (మిన్డై కంపెనీ), ట్రెండుసర్ కేబుల్ (ప్రోబ్), పవర్ కేబుల్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

ఈ కేసులో చురుకుగా పాల్గొని పైన తెలిపిన నిందితులను అరెస్ట్ చేయడంలో, అల్ట్రా సౌండ్ స్కానర్, మిగితా వాటిని స్వాదీన పరచుకున్న సి.సి.యస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, భిక్కనూర్ ఎస్ఐ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, రాజంపేట యస్ ఐ పుష్పరాజ్, సి.సి.యస్ యస్ ఐ ఉస్మాన్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారిపై కఠిన మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారని తెలిసన వెంటనే డయల్ 100 కి గాని, పోలీస్ కంట్రోల్ నం. 8712686133కి గాని, సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

కల్యాణలక్ష్మి చెక్కులు బౌన్స్

- అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవట్లే
- చెక్కుల పంపిణీలో కౌన్సిలర్ ఆరోపణ
- నా దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ఎమ్మెల్యే ప్రశ్న
- రసాభాసగా మారిన చెక్కుల పంపిణీ


వేదికపై నాయకుల వాగ్వాదం

నవతెలంగాణ-ఆర్మూర్

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు బౌన్స్ అవుతున్నాయని, అధికారుల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోతోందని ఎంఐఎం కౌన్సిలర్ జావిద్ తెలిపారు. కాగా ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి కల్పించుకొని అధికారుల చుట్టూ ఎందుకు తిరగడం.. స్థానిక ఎమ్మెల్యేగా నన్ను కలవరాదా అనడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. పట్టణంలోని క్షత్రియ కళ్యాణ మండపం వద్ద శుక్రవారం చేపట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ రసాభాసగా మారింది. ఎమ్మెల్యే స్టేజీపై నుండి దిగిపోగా అక్కడ ఉన్న రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్‌రెడ్డి సముదాయించగా స్టేజిపైకి వచ్చారు.

చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులను అనుమతించారని బిజెపి నాయకులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయగా పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినారు. ఎన్నికల ముందు తులం బంగారం ఇస్తానన్న ముఖ్యమంత్రి హామీపై మహిళలు ఎమ్మెల్యేను సభ వేదిక వద్ద ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారి పథకాలు మారయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
2
శనివారం అక్టోబర్ 12, 2024 www.navatelangana.com

శ్రీ నిమిషాంబ దేవికి బంగారు కానుకల వితరణ



నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని శ్రీ నిమిషాంబ దేవి ఆలయంలో దసరా నవ రాత్రుల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మహిషాసుర మర్దని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన సముద్రాల శ్రీనివాస్, పద్మావతి కుటుంబం, ప్రశాంత్, కీర్తి కుటుంబం ఎనిమిది మాసాల రెండు గ్రాములు సుమారు 66వేల 660 విలువగల బంగారు పుస్తెలతాడు కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-ఏర్గట్ల

రాష్ట్రంలోని అర్హులైన డీఎస్సి అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేయడంతో ఏర్గట్ల పట్టణశాఖ అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగాప్రసాద్, మాజీ జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్ మాట్లాడుతూ...డీఎస్సిలో ఉద్యోగాలు ఇవ్వడంతో వారి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాల భర్తీ జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని అన్నారు. ప్రతిపక్షాలు ఇకనైనా అధికార పార్టీపై తప్పుడు ఆరోపణలు, విమర్శలు మానుకోవాలని హితువు పలికారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ రవి రెడ్డి,మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్, మండల మైనార్టీ అధ్యక్షులు మునిరోద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

ఐమాక్స్ లైట్లు ఏర్పాటు



ఐమాక్స్ లైట్లను ప్రారంభిస్తున్న పలువురు

నవతెలంగాణ-ధర్పల్లి

మండలకేంద్రంలో మూడు ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాలరాజ్ శుక్రవారం తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే ప్రత్యేక నిధులనుండి 4లక్షల 50వేల నిధులతో మండల కేంద్రములోని మున్నూరు కాపు కల్యాణ మండపంలో ఒకటి, ఎన్టీఆర్ గోసంగి కాలనీ, బీసీ కాలనీలో సాయిబాబా గుడి వద్ద ఒకటి ప్రారంభించినట్లు తెలిపారు. తమ కాలనీవారు లైట్లు ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయా కాలనీవాసులు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సొసైటీ చైర్మెన్ మల్లికార్జున్, చెలిమెల నర్సయ్య చెలిమెల శ్రీనివాస్, పుప్పాల శుభాష్, బొక్కల బాలయ్య, పోత రాజు, లింబాద్రి, కుమ్మరి గుండయ్య పాల్గొన్నారు.

13న అన్నదాతల ఆత్మీయ కలయిక

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి/ముప్కాల్

ఈనెల 13న అన్నదాతలకు ఆత్మీయ కలయిక 'కిసాన్ మిలాఫ్-2024' కార్యక్రమంను ఆర్మూర్ లోని తెలంగాణ రైతు విత్తన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు కిసాన్ ఖేత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం సంజయ్ రెడ్డి, ముప్కాల్ కిసాన్ ఖేత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

ప్రజలకు అన్ని పథకాలు అందేలా కృషి చేస్తా

- ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రభుత్వం నుంచి అన్ని పథకాలు ప్రజలకు అందించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో క్షత్రియ ఫంక్షన్ కార్యాలయంలో ఆలూరు, ఆర్మూర్ మండల లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి షాదిముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరికీ అన్ని పథకాలు అందేలా పార్టీలకతీతంగా చూస్తానని తెలిపారు. ప్రభుత్వానికి అభివృద్ధిలో పూర్తిగా సహకారం అందిస్తామని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పూర్తిగా అభివృద్ధిపై ఫోకస్ చేయాలని ఆర్మూర్‌లో చైర్మన్‌కి అన్నివిధాలుగా తోడ్పాటు అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ లావణ్య, వైస్ చైర్మన్ షేక్ మున్న, కౌన్సిలర్లు పాలెపురాజు, జీవి నరసింహారెడ్డి, చాలా ప్రసాద్, గోవింద్ పెట్ రాజ్‌కుమార్, పెర్కిట్ దుగ్గి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

రేపు అలయ్ బలాయ్

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న పలువురు

జిల్లా కేంద్రంలోని హెూటల్ నిఖిల్ సాయి హోటల్‌లో శ్రీ వ్యాసపురి కన్యకాపరమేశ్వరి చారిటబుల్ ట్రస్ట్ బాసర్ సంయుక్త ఆధ్వర్యంలో 13న సాయంత్రం 4:30 గం,లకు యం.ఎస్ కన్వేషన్ వేణుమాల్ వేదిక నందు దసరా అలయ్ బలయ్ కార్యక్రమాని నిర్వహించనున్నట్టు చైర్మన్ డా.మూడా నాగభూషణం గుప్తా తెలిపారు. శుక్రవారం నగరంలోని నిఖిల్ సాయిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, కవులు, కళాకారులు హాజరవుతున్నారని తెలిపారు. ప్రతి యేటా అనావాయితిగా అలయ్ బలయ్ (ఆత్మీయ సమ్మేళనం)కార్యక్రమాని నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున జిల్లా ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు దారం గంగాధర్, సిర్ప లింగం, ఎర్ర సూర్యనారాయణ, డా.మద్దుకూరి సాయిబాబు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలో గ్రామంలో సద్దుల బతుకమ్మ పండుగ రోజు పూలతో అందంగా తయారు చేసిన బతుకమ్మలకు బహుమ తులు శుక్రవారం అందజేశారు. న్యాయని ర్ణేతలతో ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేశారు. వారికి గ్రామంలోని యువకుడు గంధపు రాజు ఆధ్వర్యంలో మొదటి బహుమతి సూదం స్వర్ణలత లక్ష్మణ్, రెండో బహుమతి మోటాడి రాణి శంకర్‌కు గ్రామ పెద్దలతో బహుమతులను అందజేశారు.



బహుమతులను అందజేస్తున్న పలువురు

విజయాలకు ప్రతీక దసరా

- నేడు విజయదశమి
- ప్రారంభం కానున్న నూతన పనులు

నవతెలంగాణ-ఆర్మూర్

దసరా పండగ వచ్చిందంటే చాలు చిన్న పెద్ద ఆనందాలకు అవధులు ఉండవు. ఈ పండగలో ముఖ్యంగా ఆయుధపూజ పొలిమేర దాటడం పారువేట జమ్మిచెట్టు పూజ ప్రధాన ఆచారాలు. దసరా పండగ రోజు ఏ పని మొదలుపెట్టిన అది విజయవంతం అవుతుందని ప్రజల నమ్మకం. దీంతో గృహ నిర్మాణాలు నూతన వ్యాపారాలు మొదలుపెట్టడం నూతన వాహనాలు కొనుగోలు చేయడానికి మంచి ముహూర్తంగా భావిస్తారు. దసరా పండగ రోజు ప్రత్యేకంగా ఇంట్లోని ఆయుధాలను వృత్తి పరికరాలను శుభ్రపరచుకుంటారు. కొత్త దుస్తులు ధరించి తమ ఇంటి ఇలవేల్పుకు పూజ చేస్తారు.

గ్రామాల్లో...

గ్రామ పెద్దలు గ్రామస్తులు నూతన దుస్తులు ధరించి మంగళ వాయిద్యాలతో గ్రామ పొలిమేరలోని శమీ వృక్షం వద్దకు చేరుకొని పూజ నిర్వహిస్తారు. అనంతరం జమ్మి చెట్టు ఆకులను తెంచి బంగారం అంటూ ఒకరినొకరు ఇచ్చిపుచ్చుకుంటారు. ఈ విధంగా జాతి, కుల, మత వివక్షకు అతీతంగా మనసుల్ని, మనుషులను కలిపి సామాజిక ఐక్యత రాగానికి ప్రతీకగా భావిస్తారు.

జంబి హనుమాన్ ఆలయం ముస్తాబు..

పట్టణంలోని పాత బస్టాండ్ జంబి హనుమాన్ ఆలయం దసరా ఉత్సవాలకు ముస్తాబయింది. చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు సైతం ఇక్కడ జంబి వృక్షానికి పూజ చేసి సంబరాలు జరుపుకుంటారు. ఎలక్ట్రానిక్‌తో తయారుచేసిన రావణ దహన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంటుంది. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగ దసరా.

పాలపిట్ట...

దసరా పండగ రోజున పాలపిట్టను చూడడం తెలంగాణ వాసుల ఆచారం. దసరా రోజున పాల పిట్టను చూడటాన్ని ప్రజలు ఎంతో శుభసూచకంగా భావిస్తారు .ఈ సాంప్రదాయం వెనుక ఓ కథ కూడా ప్రాచుర్యంలో ఉంది. పాలపిట్టకు తెలంగాణ రాష్ట్ర పక్షిగా ప్రకటించింది. దసరా రోజున పాలపిట్టను చూడటం అనాదిగా వస్తున్న ఆచారం. ఎప్పుడో గాని కనిపించని ఈ అరుదైన పక్షి, దసరా నాడు కచ్చితంగా దర్శనం ఇవ్వడం మరో ప్రత్యేకత. ఈ పర్వదినం రోజున ఊరు చివరలోని పంట పొలాల్లో తళుక్కున మెరిసి జనాలకు ఆహ్లాదాన్ని పంచుతుంది ఈ పక్షి.

చెడుపై మంచి విజయమే దసరా..
పైడి రాకేష్ రెడ్డి, ఎమ్మెల్యే, ఆర్మూర్.



ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలి. చేపట్టే ప్రతి కార్యక్రమంలో విజయాలు చేకూరాలి ఈ దసరా పండగ అందరి జీవితాలలో విజయాలు సమకూర్చాలి. చేపట్టిన ప్రతి కార్యం సఫలీకృతం కావాలని కోరుకుంటున్నా.

ఎక్కడెక్కడో ఉన్న వాళ్లదరినీ కలిపేది పండుగలే..



ఉద్యోగ వ్యాపార రిత్యా ఎక్కడెక్కడో ఉన్న వాళ్లందరినీ కలిపేవి పండగలే. నూతనంగా రిక్రూట్మెంట్ అయిన ఉపాధ్యాయులు విద్యార్థులను పరిపూర్ణమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి అన్ని విధాల కృషి చేయాలి.

...కుంట శ్రీనివాస్ రెడ్డి, పిఆర్టియు నాయకులు, ప్రధనోపాధ్యాయులు, మిర్ధాపల్లి

నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

- నుడా చైర్మన్‌గా కేశ వేణుకు నియామక పత్రం అందజేసిన పిసిసి అధ్యక్షులు



నియమక పత్రం అందజేస్తున్న పిసిసి అధ్యక్షులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నూడ చైర్మన్‌గా కేశ వేణు నియామకమయ్యారు. కాంగ్రెస్ పార్టీ పట్ల కేశ వేణు అంకితభావానికి, విశ్వసనీయతకు ప్రతిఫలంగా నిజామాబాద్ నగర అభివృద్ధి సంస్థ (నూడ) చైర్మన్‌గా నమ్మకంతో నియమించిన ప్రభుత్వానికి రుణపడి ఉంటానని కేశ వేణు శుక్రవారం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తన నియామకానికి కృషి చేసి సహకరించిన పెద్దలు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కి, పెద్దలు మాజీ మంత్రివర్యులు సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు పెద్దలు షబ్బీర్ అలీ, మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ, ప్రభుత్వ సలహాదారు వెం నరేందర్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, నాకు ఎల్లవుడు సహకరించి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్ట పడుతున్న నగర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకంతో నిజామాబాద్ నుడా చైర్మన్‌గా నియామకం చేసినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

కాంగ్రెస్ భవన్లో సంబరాలు..

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్లో శుక్రవారం నగర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలను జరుపుకున్నారు. నిజామాబాద్ నుడా చైర్మన్‌గా నియామక పత్రాలను అందుకున్న కేశ వేణు కు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్న ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది అనడానికి నిదర్శనం కేశ వేణుకు పదవిదక్కడం అని అన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు కార్యక్రమంలో కేశ మహేష్, విక్కీ యాదవ్, రామర్తి గోపి, నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

- ఒకరిపై కేసు : ఎస్ఐ

నవతెలంగాణ-ధర్పల్లి

మండలకేంద్రంలో కొందరు పీడీఎస్ అక్రమ బియ్యం డంపు చేసినట్లు సమాచారం తెలుసుకుని ఎస్ఐ రామ కృష్ణ తన సిబ్బందితో కలిసి ఎన్టిఆర్ కాలనీకి చెందిన భారతి వంశీ అనే వ్యక్తిని, ఆయనవద్ద గల ఐదు క్వింటాళ్ల 90కిలోల అక్రమ బియ్యన్ని పట్టుకొని స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. అనంతరం సివిల్ సప్లయ్ అధికారులకు సమాచారం ఇచ్చినట్టు చెప్పారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన



కెరీర్ గైడెన్స్ అవగాహనలో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

కంటం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అంకాపూర్ గ్రామంలో డిగ్రీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహనా సదస్సు నిర్వహించినట్టు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎన్నారై రవీందర్, మనోరమ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళికల దిశానిర్దేశం, కెరీర్ ఎంపికలు, వ్యక్తిగత అభివృద్ధి వంటి అంశాలపై వివరించి, సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సదస్సులో రవీందర్ కంటంతో పాటు గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సల్ల మోహన్ రెడ్డి, రాచకొండ చంద్రశేఖర్, భోగి తిరుమల రావు పాల్గొని మాట్లాడారు. భవిష్యత్ లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలని, గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

చనిపోయిన వారి పెన్షన్‌లో అవినీతికి

పాల్పడిన వారిని సస్పెండ్ చేయాలి

- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఒక వ్యక్తి చనిపోయి తొమ్మిది సంవత్సరాలు అవుతున్నప్పటికీ అతను బతికి ఉన్నట్లు చూపెడుతూ పెన్షన్ డబ్బుల్లో అవినీతికి పాల్పడిన వారిని సస్పెండ్ చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం సీతాయిపేట్ గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి, బిపీఎం అశోక్ గౌడ్‌తోపాటు ఓ వ్యక్తి కలిసి చనిపోయి తొమ్మిది సంవత్సరాలవుతున్నప్పటికీ బతికున్నట్లు చూపెడుతూ పెన్షన్ డబ్బులు అవినీతి పాల్పడిన వారిని సస్పెండ్ చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గైని రాములు, యేషాల గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధర్పల్లికి చెందిన సుంచ రాజన్న డిసెంబర్ 23, 2023లో మరణించగా గ్రామపంచాయతీ కార్యదర్శి, బిపిఎం, ఓ వ్యక్తి కలిసి వారి పేరుతో పెన్షన్ డ్రా చేశారన్నారు. జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాల్లో ఇలాంటి పరిస్థితి ఉందని తెలిపారు. అనేకమందికి బుక్కులు ఇచ్చిన తర్వాత కొన్ని నెలలు పెన్షన్ వచ్చిన తర్వాత మీది కట్ అయిపోయింది.. రావట్లేదని చెప్తున్నారని అన్నారు. కానీ వాస్తవంగా వారి పేరు మీద డబ్బులు వస్తున్నాయని, వారికి ఇవ్వకుండా ఆ గ్రామాల్లో ఉన్నటువంటి అధికారులు, పోస్టల్ డిపార్ట్మెంట్, నాయకులు కలిసి కాజేస్తున్నారన్నారు. దీనిపైన జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు కలిసి వికలాంగులకు, వృద్ధులకు, వితంతులకు రావలసిన పెన్షన్ వారి పేరు మీద డ్రా చేసుంటున్న వారి పైన ప్రభుత్వం చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వారి నుండి డబ్బును రికవరీ చేసి అర్హులైన పెన్షన్ దారులకు అందించాలని డిమాండ్ చేశారు.

దేవి మండపాల్లో అర్చనలు, అన్నదానాలు



నిజామాబాద్‌సిటీ: పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కోరారు. నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శుక్రవారం పలు డివిజన్‌లలో గల అమ్మవారి మండపాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిది రోజుల నవరాత్రి పూజలో పాల్గొంటూ ఉపవాస దీక్ష చేపడుతున్నారని పేర్కొన్నారు. వారి నాయకత్వంలో భారత్ ప్రపంచ దేశాల్లో ముందుకు సాగుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమం మండప నిర్వాహకులు, బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మానాయి ప్రత్యేక పూజలు

కమ్మర్‌పల్లి : మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు శుక్రవారం మానాయి (మహర్నవమి) ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో వ్యాపారస్తులు, రైతులు, ప్రజలు మానాయిని పురస్కరించుకొని యంత్రాలకు, వాహనాలకు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయమే యంత్రాలను, వాహనాలను శుభ్రం చేసుకొని వాటిని అలంకరించారు. వ్యాపారస్తులు తమ వ్యాపారాలు సవ్యంగా సాగాలని, రైతులు ట్రాక్టర్లు, ఇతరత్రా వ్యవసాయ యంత్రాలతో తమ వ్యవసాయం మంచిగా జరగాలని వేడుకుంటూ పూజలు చేశారు. ప్రజలు తమ కార్లు, ద్విచక్ర వాహనాలను పూలమాలలతో అలంకరించి పూజలు నిర్వహించారు.

మండలంలోని ఉప్లూర్ శ్రీ బాల రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 1997-98 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు నవదుర్గ మండలిలో ప్రతిష్ఠించిన దుర్గమ్మను శుక్రవారం వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. అమ్మవారు శాకాంబరీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. కూరగాయలతో అలంకరణ భక్తులను ఎంతగానో అకర్షించింది. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.మండపం వద్ద నిర్వహించిన మహా యజ్ఞం, చండీయాగం పూజల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండపం వద్ద 4వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్దం పద్మా చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దేవి నవరాత్రుల్లో నిత్యం అన్నదానం

జక్రాన్‌పల్లి : మండలంలోని చింతలూరు గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నర్వహించినట్లు కొలి ప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. గ్రామంలోని ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన దుర్గామాత మండపం వద్ద తొమ్మిది రోజుల నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గ్రామంలోని ప్రజలందరూ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

డిచ్‌పల్లి : నవరాత్రులలో భాగంగా దుర్గా మాత వద్ద కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. 9వ రోజు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయాలు ముస్తాబు..

మోపాల్ : దసరా ఉత్సవాలకు మొపాల్ మండలకేంద్రంలోని పెద్ద పోచమ్మ మందిరం, మహాలక్ష్మి ఆలయాలు ముస్తాబు చేశారు. ఆలయ కమిటి సభ్యులు దాతల సహకారంతో రంగు రంగుల పూలతో, లైటింగ్‌తో మందిరాన్ని అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, గ్రామ వీడిసి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లి: దేవి మండపం వద్ద అన్నదానం నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు



కమ్మర్‌పల్లి: వాహనాలకు పూజలు చేస్తున్న పలువురు



మోపాల్: ముస్తాబు చేసిన ఆలయం

దసరా సంబరాలకు ఏర్పాట్లు


పరిశీలిస్తున్న జీపీ సెక్రెటరీ

నవతెలంగాణ-మద్నూర్

దసరా నేపథ్యంలో నేడు(శనివారం) నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్లను జీపీ కార్యదర్శి సందీప్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. గ్రామపంచాయతీ ఆవరణంలో రావణ దిష్టిబొమ్మ తయారీనీ పరిశీలించారు. ప్రతి సంవత్సరం మండల కేంద్రంలో దసరా ఉత్సవాలు ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. గ్రామపంచాయతీ ఆవరణంలో జరుగుతున్న రావణ దిష్టిబొమ్మను పంచాయతీ సెక్రెటరీ సిబ్బంది పరిశీలించారు. ప్రతి సంవత్సరం రావణ దిష్టిబొమ్మ తయారీ కళాకారుడైన మండల కేంద్రానికి చెందిన శేషరావు చేస్తున్నారు. దసరా ఉత్సవాలు శనివారం సాయంత్రం మద్నూర్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట ప్రాంతంలో జరుగుతాయి. అక్కడే రావణ దిష్టిబొమ్మను దహనం చేస్తారు. ఈ ఉత్సవాలకు గ్రామస్తులు వేలాదిగా తరలివస్తారు.

ఒకే ఏడాదిలో రెండు కొలువులు


రెండు కొలువులు సాధించిన స్వర్ణలత

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల పరిధిలోని అన్నసాగర్ గ్రామానికి చెందిన ఎల్లారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కిరణ్ సతీమణి స్వర్ణలతకు ఒకే సంవత్సరంలో రెండు 2 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా అభినందించారు. ఈ ఏడాది మార్చ్‌లో గురుకుల మ్యాథమెటిక్స్ టిజిటి, ఇటీవలి డీఎస్సీ ఫలితాలలో ఎస్జిటి ఉద్యోగాలు సాధించిందని, ఆమె ప్రతిభతో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి

- రైతుబాగుంటే.. మనం బాగుంటాం
- ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు

నవతెలంగాణ-జుక్కల్(మద్నూర్)

వ్యవసాయ అభివృదే రాష్ట్ర అభివృద్ధని ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు అన్నారు. జుక్కల్ మండల కేంద్రంలో మద్దతు ధర సోయా పంట కొనుగోలు కేంద్రాన్ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి అన్నం పెట్టే రైతు బాగుంటేనే మనమందరం బాగుంటామని తెలిపారు. సోయా పంట మద్దతు ధర క్వింటాలుకు రూ.4892 ప్రకటించడం జరిగిందని తెలిపారు. రైతులు తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. మనమందరం అన్నదాతకు అండగా ఉండి కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా పంటకు సరైన మద్దతు ధర వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. రైతులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలో అయ్యప్ప గుడి నిర్మాణం కోసం భూమి పూజ చేశారు.


సోయా పంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

'ఆలయ అభివృద్ధికి కృషిచేస్తా'

మద్నూర్ : జుక్కల్ నియోజకవర్గంలో ప్రఖ్యాత గాంచిన కౌలాస్ ఎల్లమ్మ ఆలయాన్ని శుక్రవారం జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌలాస్ రమేష్ రాజా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా సన్మానించారు. కౌలాస్ ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

దసరా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

- సబ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి


సబ్ కలెక్టర్ దంపతులను సన్మానించిన గ్రామస్తులు

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

బాన్సువాడ డివిజన్ ప్రజలందరూ దసరా ఉత్సవా లను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని బాన్సువాడ సబ్‌కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి అన్నారు. శుక్రవారం బాన్సువాడ మండలంలోని దేశాయిపేట గ్రామంలో నెలకొల్పిన అష్టాదశ శక్తిపీఠాలను సందర్శించారు. నూతన సబ్ కలెక్టర్ దంపతులు గ్రామానికి మొదటసారి రావడం పట్ల గ్రామస్తులు మాజీ సర్పంచ్ సబ్ కలెక్టర్ దంపతులకు ఘన సన్మానం చేశారు. గ్రామంలో అష్టాదశ శక్తిపీఠాలను ఏర్పాటు చెయ్యడం పట్ల గ్రామస్తులకు అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాన్సువాడ డివిజన్ ప్రజలకు దుర్గామాత, దసరా ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మన రాష్ట్రంలో అత్యంత ప్రధాన మైన గొప్ప పండుగ దసర అని అన్నారు. కుల మతాలకు అతీతంగా అందరూ ఐకమత్యంతో శాంతియుతంగా పండుగ నిర్వహించుకోవాలని సూచించారు. ఎలాంటి గొడవలకు తావివ్వకుండా డివిజన్ ప్రజలందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, రామస్వామి, తుల శ్రీనివాస్ మరియు కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

పద్మాజివాడి వాసికి ఎస్జీటీ పోస్టు


తీగల ప్రదీప్‌గౌడ్

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజి వాడి గ్రామనికి చెందిన తీగల ప్రదీప్‌గౌడ్‌కు ఎస్జిటి పోస్టుకు ఎంపికయినట్టు తెలిపారు. ఆయన తండ్రి గీత కార్మికులు తీగల ఎల్లాగౌడ్, మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. ఆయనకు స్నే హితులు, గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విజయదశమి శుభాకాంక్షలు

- సీపీ కల్మేశ్వర్



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ ప్రజలందరికి విజయ దశమి పండుగ సందర్భం గా పోలీస్ శాఖ తరపున పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ శుభాకాంక్షలు శుక్రవారం తెలిపారు. దుష్ట శక్తు లపై విజయానికి సంకేతముగా జరుపుకునే ఈ పండు గను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలందరు ఐక్యత, సమగ్రతల కోసం కృషి చేయాలన్నారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలలో శాంతి భద్రతలకు మత విద్వాంసాలకు తావు లేకుండా సహకరించాలన్నారు. ఎల్లప్పుడు ప్రజలు పోలీస్ సిబ్బంది స్నేహ పూర్వకంగా సోదర, భావముతో మెలగాలని సూచించారు.

ఇకపై డాక్యుమెంట్స్, ఎఫ్ఐఆర్ కాపీ, చార్జిషీట్ సమాచారం పొందవచ్చు

- కామారెడ్డి డీఎస్పీ డి.నాగేశ్వరరావు

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజలకు కావలసిన డాక్యుమెంట్స్, ఎఫ్ఐఆర్ కాపీ, చార్జిషీట్ సమాచారాన్ని ఆయా పోలీస్ స్టేషన్‌లో ద్వారా పొందవచ్చునని కామారెడ్డి డి.ఎస్.పి, డి. నాగేశ్వరరావు అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 వార్షిక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని కర్షక్ బీఈడి కళాశాలలో నిర్వహించిన సమాచారాకు చట్టం 2005, 19వ వార్షిక వారోత్సవాలను కళాశాల ఉప ప్రిన్సిపాల్ రంగ ఆంజనేయులు అధ్యక్షత నిర్వహించారు. సహచట్టం ప్రజలకు బ్రహ్మాస్త్రంగా పనిచేస్తుందని, ఏ ప్రభుత్వ కార్యాలయం నుంచైనా తమకు కావలసిన సమాచారాన్ని పొందేందుకు ప్రతి ఒక్కరికి హక్కు ఉంటుందన్నారు. సమాచార హక్కు చట్టం వచ్చి 19 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం చాలా గర్వకారణం అని అన్నారు.

ఈ సందర్భంగా కామారెడ్డి డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో కూడా సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు ఉంటాయని అలాగే ప్రజలు వారికి కావాల్సిన డాక్యుమెంట్స్, ఎఫ్ ఐ ఆర్, చార్జషీట్ తదితర సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ల ద్వారా తీసుకోవచ్చని ఈ సందర్భంగా డిఎస్పి ప్రజలకు తెలియజేశారు. ఈ వారోత్సవ కార్యక్రమంలో తెలంగాణ జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శివపూజ లింగం, ప్రధాన కార్యదర్శి ఎండి భాస్కర్, పట్టణ మహిళ అధ్యక్షురాలు ఎస్ జమున, మహిళ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, కామారెడ్డి డివిజన్ కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిఎస్పి నాగేశ్వరరావు

ఉపసర్పంచ్ నుంచి ఉపాధ్యాయురాలిగా..


సాగరికను అభినందిస్తున్న వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఎన్నో ఏండ్ల కల.. సాధనలో ఎన్నో ఒడుదొడుకులు చూస్తూ కుటుంబ బాధ్యతలు, రాజకీయం కష్టనష్టాలను చూస్తూ కష్టపడి చదవడంతో నేడు కల సాకారమైన వేళ తమ కష్టాన్ని కూడా మరిచిపోయారు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన నసురుల్లాబాద్ మండలంలోని నెమ్లి గ్రామ ఉప సర్పంచ్‌గా పనిచేసిన సాగరిక ఎలాంటి కోచింగ్ లేకుండా బాన్సువాడ లైబ్రరీలో చదువుకుంటూ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించారు. ఎంతో మంది నిరుద్యోగులు పెళ్లయిన మహిళలు ఇక నాతో అని ఏమవుతుందిలే అనే మహిళలు ఎలాంటి కోచింగ్ లేకుండా ప్రభుత్వ గ్రంథాలయాల్లో ఉన్న పుస్తకాలను చదివి డిఎస్సి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు నెమ్లి గ్రామ పంచాయతీ మాజీ పాలకవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. అలాగే ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ కాసుల బాలరాజ్ ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ సభ్యుల సహకారం, కృషితో ఈ డీఎస్సీ లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించానని అన్నారు.

ముగిసిన బతుకమ్మ సంబరాలు


ఎమ్మెల్యే దంపతులను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-పిట్లం

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో భాగంగా గురువారము రాత్రి సద్దుల బతుకమ్మ నిమజ్జనాలతో బతుకమ్మ వేడుకలు ముగిశాయి. ఈ సందర్భంగా పాత హనుమాన్ టెంపుల్ నుండి ఊర చెరువు వరకు అంగరంగ వైభవంగా విద్యుత్ దీపాలు అలంకరించగా ప్రముఖ వ్యాపారవేత్త సారిక సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ బాటిళ్లు , చెరుకు రసం , చిన్నారులకు చాక్లెట్స్, అరటి పండ్లు పంపిణీ కార్యక్రమమును స్థానిక ఎమ్మెల్యే తోట అర్చన లక్ష్మీ కాంతారావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే సతీమణి తోట అర్చన స్థానిక మహిళలతో బతుకమ్మ సంబరాలలో ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో బొడ్డ శృతి రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్‌రెడ్డి , మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి దొర, శపథం రెడ్డి , సూరత్వంత్ రెడ్డి , మురళీధర్ , చిప్ప శివ , ఎన్ని గంటల శ్రీనివాస్ రెడ్డి , మాజీ సర్పంచ్ ఎరుకల గంగారాం తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి నిధులు మంజూరు

- తీరిన నసురుల్లాబాద్ మండల వాసుల కల

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బాన్సువాడ నియోజకవర్గంలోని నసురుల్లాబాద్ మండలాల్లోని 26 గ్రామాల ప్రజలకు, బాన్సువాడ బోధన్ నిజామాబాద్ వెళ్లే ప్రయాణికులకు వైద్య ఆరోగ్య సేవలు అందించే లక్ష్యంతో 1 కోటి 43 లక్షల రూపాయలతో నసురుల్లా బాద్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి భవన నిర్మాణం కోసం రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృషితో నిధులు మంజూరు చేయడంతో సోమవారం నసురుల్లాబాద్ మండలం పిహెచ్ సి భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేయను న్నారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండల సమీకృత భవనం పక్కనే పిహెచ్ సి భవనం నిర్మాణం కోసం స్థలమును, శంకుస్థాపన స్థలమును మాజీ మార్కెట్ కమిటీ పెరిక శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్ కలసి పరిశీలించారు. నసురుల్లాబాద్ మండలం లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలంటూ గత 40 ఏళ్లుగా ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి. గతంలో నసురుల్లాబాద్ గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు అయినా ఆనాటి రాజకీయాల కారణంగా నసురుల్లాబాద్ గ్రామంలో నిర్మించవలసిన ఆసుపత్రి బీర్కూర్ మండలానికి బదిలీ కావడంతో ఇక్కడి ప్రజలు నిరాశకు లోనయ్యారు.

నసురుల్లాబాద్ మండల చుట్టుపక్కల గ్రామాలతోపాటు మారుమూల గిరిజన ప్రాంతాలకు గతంలో వైద్య ఆరోగ్య సేవలు సకాలంలో అందకపోవడంతో ఎందరో మహిళలు వృద్ధులు మృత్యువాత పడ్డారు దీనిని ని దృష్టిలో పెట్టుకొని ప్రధాన రహదారిపై ఉన్న నసురుల్లాబాద్ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ఆ రోజు నుంచి నేటి వరకు ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ కొనసాగుతూనే వస్తుంది. ఎన్నో ఇండ్ల నుంచి ఆసుపత్రి కావాలంటూ ప్రజాప్రతినిధులకు అధికారులకు వినతి పత్రాలు ఇస్తూనే వస్తున్నారు. గత కొన్ని ఏండ్లుగా గ్రామస్తుల సమస్యలను దృష్టిలో ఉంచుకున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇక్కడి ప్రజలకు న్యాయం చేసేందుకై నసురుల్లాబాద్ గ్రామాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేసి నసురుల్లాబాదు మండల కేంద్రంలో ఐదు కోట్లతో గిరిజన గురుకుల పాఠశాల మరో ఐదు కోట్లతో గిరిజన యువ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు నాయకులుతెలిపారు. అలాగే మరో రెండు కోట్లతో మండల సమీకృత భవనం నిర్మాణం చేసి అన్ని కార్యాలను ఒకటే చోట ఉండేందుకు పోచారం కృషి చేసినట్టు తెలిపారు. వీరి వెంట సినీ నిర్మాత కె శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఫోరం కన్వీనర్ కంది మల్లేష్ సర్పంచ్ ఫోరం కన్వీనర్ రాము మజీద్, మోహన్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.


పిహెచ్‌సి భవన నిర్మాణానికి స్థలం పరిశీలిస్తున్న పలువురు

నూతన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి


మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

నూతన ఉపాధ్యాయులకు టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ వృత్తిలోకి ఆహ్వానించి స్వాగతం నపలికారని టీపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ అనిల్ కుమార్ తెలిపారు. డీఎస్సీ 2024 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో రిపోర్ట్ చేసిన వారిని టిపిటి ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో కలిసి వారికి అభినందనలు, స్వాగతం తెలియజేశారు. టిపిటి ఎఫ్ అధికార మాసపత్రిక, కరపత్రాలను అందించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మీ వంతుగా కృషి చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఎలాంటి జాప్యం లేకుండా ఉపాధ్యాయులను నియామకాలు చేసినందుకు ప్రభుత్వానికి జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. త్వరలోనే పాఠశాలలను కేటాయించాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ డాక్టర్ నాగభూషణం, జిల్లా కార్యదర్శి సిహెచ్ లింగం, సిహెచ్ లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు నలినీ దేవి, టి.శ్రీనివాస్, రూప్‌సింగ్, గోపి, శ్రీనివాస్, ప్రకాష్, నరేందర్, నారాయణ, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక


నూతన ఎన్నికైన అంబేద్కర్ యువజన కమిటీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. మండలంలో బిక్కనూరులో సంఘం మండల అధ్యక్షులు అమృతరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. గ్రామ అధ్యక్షులుగా బేగరి మైసయ్య, ఉపాధ్యక్షులు సుమంత్, జి కిరణ్, కార్యదర్శి షేర్ పల్లి మహేందర్,కోశాధికారి విద్యాసాగర్, సలహాదారులుగా ఆంధ్రయ,రవి లను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ బిట్ల సురేందర్, డివిజన్ అధ్యక్షులు మర్లు సాయిబాబా, ఉపాధ్యక్షులు సాయిలు, ప్రధాన కార్యదర్శి కే సాయిలు, గ్రామస్తులు శ్రీధర్, రమేష్, బన్నీ, అరవింద్, ఏప్రియం, వంశీ, దేవరాజ్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డదారి గుండా అక్రమ రవాణా

- మార్కెట్ ఆదాయానికి గండి

నవతెలంగాణ-మద్నూర్

ప్రస్తుతం సోయా పంట చేతికి వచ్చింది. ప్రైవేట్ వ్యాపారాలు పల్లెటూరులో జోరుగా కొనసాగిస్తున్నారు. సర్కారు మద్దతు ధర కంటే ఐదారు వందలు తక్కువ ధరతో కొనడమే కాకుండా మార్కెట్‌కు కట్టవలసిన పన్ను కట్టకుండా కొనుగోలు చేసిన పంటను అడ్డుదారి గుండా మహారాష్ట్రకు తరలిస్తున్నారు. మద్నూర్ మార్కెట్ కమిటీకి రావలసిన ఆదాయం రాకుండా గండి పడుతుంది. అడ్డుదారుల గుండా వెళ్లే వాహనాల పట్ల అధికారులు పట్టించుకోవడంలేదు. పల్లెటూరులో కొనసాగుతున్న వ్యాపారాలపై నిగా పెట్టడంలేదు. ధరల తగ్గుదలతో రైతులకు మోసాలు అంటే కొనుగోలు చేసిన మాలుకు మార్కెట్ ఫీజు చెల్లించకుండా అడ్డుదారుల గుండా మహారాష్ట్రకు తరలిస్తూ మార్కెట్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ఉమ్మడి మండలంలో మద్నూర్, డోంగ్లి ఇరు మండలాల పరిధిలో దాదాపు సోయా పంట సాగు ముప్పై వేల ఎకరాల పైన సాగు అయింది. పంట దిగుబడి అంచనాల ప్రకారం ఎకరానికి 8, 9, క్వింటాళ్ల పంట వస్తున్నట్టు రైతుల్లో వినబడుతున్న చర్చలు దాదాపు మద్నూర్ ఉమ్మడి మండలంలో రెండున్నర లక్షల క్వింటాళ్ల సోయా పంట దిగుబడి వచ్చే అవకాశాలున్నాయి. ప్రస్తుతం ప్రైవేటు వ్యాపారులు రూ.4 వేల నుంచి రూ.4,300 వరకు కొనుగోలు జరుపుతున్నారు. ప్రైవేట్ అంచనాల ప్రకారం క్వింటాలుకు మార్కెట్ ఫీజు రూ.40 చెల్లించవలసి ఉంటుంది. లక్షలకి క్వింటాళ్లు దిగుబడి వచ్చే సోయా పంటకు ప్రైవేటు వ్యాపారులు మార్కెట్ ఫీజు తప్పించేందుకు అడ్డుదారుల గుండా వాహనాలను తరలిస్తున్నారు. మార్కెట్ ఫీజు ఎగ్గొడుతూ అడ్డుదారుల గుండా వెళ్లే సరుకు వాహనాల పట్ల మార్కెట్ కమిటీ అధికారులు నిఘా పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.


అడ్డు దారి గుండా వెళ్తున్న వాహనాలు

పలుచోట్ల పూజలు, అన్నదానం

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం లోని పలు గ్రామాల్లో శుక్రవారం దుర్గమాత మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలం లోని అడ్లూర్ ఎల్లారెడ్డి లోని గ్రామ రైతు యువజన సంఘం, మోడెగాం గ్రామాల్లో అన్నదాన ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు

దుర్గామాత వద్ద అన్నదానం

లింగంపేట్ : లింగంపేట మండలంలోని పోతాయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి దుర్గామాత వద్ద శుక్రవారం గ్రామానికి చెందిన ముంతల కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

నాగిరెడ్డిపేట్ : నాగిరెడ్డిపేట మండలంలోని అక్కంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద శుక్రవారం మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట నాయకులు భీమిరెడ్డి రేవంత్ రెడ్డి తదితరులున్నారు.

ఆయాలు, అటెండర్‌లకు దసర కానుకగా దుస్తులు

నవతెలంగాణ-భీంగల్ రూరల్

శ్రీ సరస్వతీ విద్యా మందిర్ ఉన్నత పాఠశాల భీంగల్‌లో దసరా పండగను పురస్కరించుకొని పాఠశాలలో అంకితభావంతో పనిచేస్తున్న ఆయాలు, అటెండర్లకు కొత్త బట్టలను శుక్రవారం అందజేశారు. పాఠశాల అధ్యక్షులు, మండల కేంద్రానికి సంబంధించిన డాక్టర్ జి.బసంత్ రెడ్డి, అధ్యక్షులు కే.గంగారం, కార్యదర్శి జి.నర్సయ్య దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు రాస రవికుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.నర్సారెడ్డి, అకౌంటెంట్ పి.హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



దసర కానుక అందజేస్తున్న డాక్టర్ జి. బసంత్

స్వాగత తోరణం ప్రారంభం

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన స్వాగత తోరణాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు సంగీత రవి గౌడ్, కవిత కాశీరాం, ఆకుల రాము, వీడిసి సభ్యులు ద్యావల్ల రవి, లక్ష్మణ్, శ్రీనివాస్, సాజిత్, రాజన్న, చిన్నారెడ్డి, లక్కారం నరేష్, సుధా సీడ్ చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు : కలెక్టర్



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విజయ దశమి వేడుకను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకుశుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని, చేపట్టిన ప్రతీ కార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, దుర్గామాత కరుణాకటాక్షాలతో అన్ని వర్గాల వారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని అభిలషించారు.

14న సీనియర్ మెన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ హాకీ టోర్నమెంట్ ఎంపిక

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అక్టోబర్ నెలలో హైదరాబాద్, గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించబోయే సీనియర్ మెన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ హాకీ టోర్నమెంట్‌కి నిజామాబాద్ జిల్లా జట్టు ఎంపిక సోమవారం ఉదయం 7 గంటలకి ఆర్మూర్ లోని మినీ స్టేడియం నందు ఉంటుందని నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు విశాఖ గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి సదవస్తుల రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెలక్షన్స్‌కు వచ్చే క్రీడాకారులు హాకీ ఇండియా ఐడి నంబర్ తప్పక కలిగి ఉన్నవారే అర్హులని పేర్కొన్నారు. ఈ సెలక్షన్స్‌కు ఈనెల 14న ఉదయం 7 గంటలకి నిజామాబాద్ జిల్లా హాకీ అసోసియేషన్ ట్రెజరర్ పింజ సురేందర్, జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ ఆరిఫ్, ఈసీ మెంబర్ సడక్ నాగేష్ లకు రిపోర్ట్ చేయాలని అన్నారు.

వల చుట్టుకుని జాలరి మృతి



నవతెలంగాణ-బోధన్

మండలంలోని అమ్దాపూర్ గ్రామానికి చెందిన మల్లారం ఒడ్డెయ్యతన వృత్తిలో భాగంగా బుధవారం అమ్దాపూర్ సమీపంలో గల బెల్లాల్ చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదావశాత్తు వల విసిరే ప్రయత్నంలో వల చుట్టుకుని చెరువులోపడి మృతి చెందాడు. రెండు రోజుల నుండి చెరువులో గాలించగా శుక్రవారం అమ్దాపూర్ శివారు బెల్లల్ చెరువులో మృతదేహం లభించింది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు, కూతురుకి పెళ్లి చేయగా కుమారుడు దుబాయ్‌లో ఉన్నాడు. శుక్రవారం అంత్య క్రియలు నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత



ఆర్థిక సహాయం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీనాయకులు

నవతెలంగాణ-భీంగల్ రూరల్

బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ మండల కేంద్రానికి చెందిన ఇస్తారమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం భీంగల్ కాంగ్రెస్ పార్టి టౌన్ అధ్యక్షులు జేజే నర్సయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లెల లక్ష్మణ్, కుంట రమేష్, అనంతరావు, లింబాద్రి, పల్లె శేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందజేశారు.

అర్ధరాత్రి వరకు ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు



- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, అపార్ట్‌మెంట్‌వాసులు

నవతెలంగాణ-ఆర్మూర్

నగరీకరణ ప్రభావంతో అంతటా అపార్ట్‌మెంట్‌ల సంస్కృతి పెరుగుతూ వస్తుంది. పల్లె నుంచి ఉపాధి నిమిత్తం పట్టణాలకు తరలివస్తున్న ప్రజలు అపార్ట్‌మెంట్‌లో నివాసముండేందుకు ఆసక్తి చూపుతున్నారు. చిన్నపాటి వాడలా అందరూ కలిసిమెలిసి పండుగలను ఉత్సవాలను ఆనందోత్సాలతో జరుపుకుంటారు. సంబరాలను వైవిధ్యంగా నిర్వహిస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ వినాయక అపార్ట్‌మెంట్ యందు గురువారం రాత్రి నిర్వహించిన బతుకమ్మ సంబరాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు, మహిళలు బతుకమ్మ ఉత్సవాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

మండలంలోని రాంపూర్ గ్రామం మాజీ సర్పంచ్ బంటు దయానంద్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఐదవ సంవత్సరం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీఎమ్మెల్యే జీవన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

అమృతం... సీతాఫలం

- పోషకాలు అధికం..
- పేదోడి ఆపిల్‌కు భలే డిమాండ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సీతాఫలం అంటే ఇష్ట పడనివారు ఉండరు. చిన్న పిల్లల నుండి పండు ముసలి వరకు ఇష్టంగా తింటారు. సీతాఫల్‌ను సీతాఫలం అని కూడా పిలుస్తారు. ఈ ఫలం ను కస్టర్డ్‌లాగా చల్లగా వడ్డిస్తారు. సీతాఫల్ అరటి, పైనాపిల్ లాగా రుచిని కలిగి ఉంటుంది. ఫైబర్, విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉండే ఈ ప్రత్యేకమైన పండు రోగ నిరోధక శక్తిని పెంచడానికి మంటను తగ్గించడానికి, కంటి, గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో సహాయ పడుతుంది.

సీతాకాలంలో మాత్రమే లభించే ఈ పండులో ఔషధ గుణాలు పోషకాలు మెండుగా ఉంటాయి. ప్రస్తుతం నగరంలో, మండల కేంద్రాలు, గ్రామాల్లో ఎక్కడ చూసినా సీతాఫలాలు దర్శనం ఇస్తున్నాయి. కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, విటమిన్ సి, బి 6 సమృద్ధిగా లభించే ఈ పండ్లను తింటే ఆరోగ్యానికి మెదడు పనితీరుకు కొండంత బలాన్ని ఇస్తుంది. అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణ క్రియ కు సహాయపడుతుంది. దాని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు, ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడు తుంటాయి. పండులోని పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడం ద్వారా గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. సీతాఫలం ఉపయోగాలు అదనపు పోషక విలువల కోసం వాటిని డెజర్ట్‌లు, స్మూతీస్, సలాడ్లను చేర్చడం, అదనంగా దాని విత్తనాలు, ఆకులు విరోచనాలు, కీటకాల కాటు వంటి సంప్రదాయ ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. శరీరంలో ఉండే వ్యర్థ పదార్థాలను శుభ్రపరచే గుణం ఈ ఒక్క పండుసోంతం అని అంటారు.

మనిషి ఎముకల్లో బలం ఈ ఫలంతో తోడ్పడుతుంది.

సీతాఫలం గుజ్జుతో ఇస్ క్రీమ్ తయారు చేస్తారు. సీతాఫలంలో క్రిములను నాశనం చేసే గుణం ఉండటంతో వ్యవసాయంలో క్రిమిసంహారక మందులలో ఉపయోగిస్తున్నారు. దీని గింజలతో తీసిన నూనెతో పెస్టిసైడ్ తయారీకి తోడ్పడుతుందని అంటుంటారు.



రోడ్డుపక్కన విక్రయిస్తున్న సీతాఫలాలు

సీతాఫలం అంటే ఏమిటి...?

షరీఫా అనేది సీతాఫలం అని పిలువబడే పండు సాధారణ పేరు. ఈ యొక్క మొత్తం నిర్మాణం అనేక రకాల వ్యాధుల చికిత్సకు ఉపయోగపడుతుంది. ఇందులో ఫైబర్, ఖనిజాలు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. సీతాఫలం ఆరోగ్య ప్రయోజనాలు మెరుగైన రోగనిరోధక శక్తికి దోహదం చేస్తాయి. సీతాఫలం దాని భేదిమందు లక్షణాల కారణంగా పేగు కదలికలను ప్రోత్సహించడం ద్వారా మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. అయితే చెట్టు బెరడు అతిసారం నుండి ఉపశమనం కలిగిస్తుంది. సీతాఫలం ఆకులు మధుమేహం నిర్వహణలో కూడా సహాయ పడవచ్చని పలువురు పేర్కొంటున్నారు. ఎందుకంటే అవి ఇన్సులిన్ సంశ్లేషణలో సహాయపడే యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. సీతాఫలం ఆకులు రక్త నాళాల విస్తరణను ప్రోత్సహించడం ద్వారా అధిక రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడతాయని, ఇది రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుందని వై ద్యులు సూచిస్తున్నారు. సీతాఫలం ఆకులు చర్మానికి కూడా మేలు చేస్తాయని, వాటిలో విటమిన్లు ఎ, మరియు సి వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది ముడతలు, మొటిమలను నివారించడంలో అలాగే ఆరోగ్యకరమైన, ప్రకాశవంతమైన ఛాయను కాపాడు కోవడంలో సహాయపడుతుంది. ఇది పేను వంటి జుట్టు సమస్యలకు కూడా సహాయపడుతుందని భావిస్తున్నారు. సీతాఫలం ముద్దను తలకు పట్టిస్తే చుండ్రు అదుపులో ఉంటుంది. సీతాఫలం పండులో అధిక చక్కెర కంటెంట్ ఉన్నందున, బరువు పెరుగుటకు కారణమవుతుంది. వాటిని ఎక్కువగా తినకూడదు. సీతాఫలం గింజలు హానికరం.



సీతాఫలంలో పోషక విలువలు...

సీతాఫలం పోషకమైనది. ఇందులో రకరకాల పోషకాలు ఉంటాయి. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (యుఎస్‌డిఎ) ప్రకారం, సీతాఫలం పోషక విలువలు మంచివి. 100 గ్రాముల సీతాఫలంలో 1.7 గ్రాముల మాంసకృత్తులు, 101 కిలో కేలరీలు శక్తి 2.4 గ్రాముల డైటరీ ఫైబర్ ఉంటాయి.

పోషకాలు... 100 గ్రాములకు..

కాల్షియం 30. మిల్లి గ్రాం, ఇనుము0.71 మిల్లి గ్రాం,మెగ్నీషియం18 మిల్లి గ్రాం, భాస్వరం 21 మిల్లి గ్రాం, పొటాషియం 38, సోడియం 4మిల్లి గ్రాం కలిగి ఉంటాయి. సీతాఫలంలో ముఖ్యంగా సి విటమిన్ ఉంటుంది. దీనిని తినడం వల్ల కంటిచూపు, వెంట్రుకలు చర్మానికి కుడా చాలా మంచిది. సీతాఫలల్లో గుజ్జును జ్యూస్‌గా చేసి స్పటిక, చక్కెర లేదా బెల్లంతో కలిపి తాగితే బాలింతలకు ఎదిగే పిల్లల ఆరోగ్యానికి మంచిది. ఈ పండులో ఫైబర్ వల్ల మలబద్ధకం తగ్గించి జీర్ణశక్తిని పెంచుతుంది. దీనిలోని కాల్షియం వల్ల ఎముకలు గట్టి పడటానికి దోహదం చేస్తాయి. బలహీనంగా ఉన్న వారికి పోషకాహారంగా ఇంకా ఎంతగానో ఉపయోగపడతాయి. చర్మ వ్యాధిగ్రస్తులకు యాంటి పెస్టిసైడ్‌గా పని చేస్తాయి. నీటి గింజను పొడి చేసి తలవెంట్రుకలకు పెడితే పేలు, చుండ్రు ఉన్నా తగ్గిపోతాయి.

తగ్గుతున్న సీతాఫలాలు..

గతంలో పరిశీలిస్తే ఏ గ్రామానికి వెళ్లిన అక్కడ ఉండే అటవీ ప్రాంతాల్లో సీత ఫలాలు విరివిగా లభించేవి. కాలక్రమేణ ఉన్న చెట్లను తొలగించడంతో అడవి ప్రాంతాలలో కొంతమేర సీతాఫలాలు చెట్లు దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వం హరితహారంలో భాగంగా ఉచితంగా సీత ఫలాలు ఇతర ఫలాల మొక్కలను పంపిణీ చేస్తున్న ఆశించిన మేరకు ఫలితాలు రావడం లేదని విమర్శలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో ఏ మూలన అటవీ ప్రాంతం ఉన్న గిరిజనులు వేకువ జామున అటవీ ప్రాంతాలకు వెళ్లి సీతాఫలాలను సేకరించుకొని వచ్చి కొన్నింటిని పండు కాకముందే రహదారుల వెంట అమ్మకాలు చేపడుతున్నారు. ఇంకొందరు ఫలాలను క్రయ విక్రయాలు జరుపు కుంటున్నారు. ఇంకొందరు తమ పంట పొలాల్లో మొక్కలను పెంచుతూ ఫలాలను విక్రయిస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి సీతాఫలాలకు డిమాండ్ బాగానే పెరిగిందని కొనుగోలుదారులు వాపోతున్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ధరలు లభ్యమయ్యే సీతాఫలాలు ఇప్పుడు కంటికి కనబడకుండా ధరలు మండిపోతున్నాయి. మండల కేంద్రాలు నగరాలు పట్టణాలకు సీతాఫలాలను తీసుకొని వెళ్లి విక్రయించుకుంటున్నామని గ్రామీణ ప్రాంతాల్లో ధర తక్కువ ఉంటుందనే ఉద్దేశంతో అక్కడికి వెళ్ళవలసి వస్తుందని పలువురు వివరించారు.

అమ్మో.. కోనో కార్పస్

- పలు దేశాల్లో నిషేధించినా జిల్లాలో పెంపకం
- ఈ చెట్లు అలర్జీలు, అస్తమాకు కారణం

నవతెలంగాణ-ఆర్మూర్

ఈ ఫోటోలో ఏపుగా పెరిగి పచ్చదనంతో కళకళలాడుతున్న ఈ చెట్ల పేరు కోనో కార్పస్. గత ప్రభుత్వ హయాంలో హరితహారంలో భాగంగా నాటారు. ఈ చెట్టు తొందరగా పెరుగుతాయి. మామిడిపల్లి చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్, హౌసింగ్ బోర్డ్ వెళ్లే దారి, పెర్కిట్ నుంచి లక్కోరా వెళ్లేదారి తదితర ప్రాంతాలలో నాటారు. ప్రపంచవ్యాప్తంగా ఏడు దేశాలు వీటి పెంపకాన్ని నిషేధించాయి. కాగా జిల్లాల్లో మాత్రం చెట్లను నాటారు. ఇప్పటికీ పంచాయతీలకు సంబంధించిన నర్సరీలలో ఈ మొక్కలు ఉన్నాయి. ఈ మొక్క నుంచి వెలువడే పుప్పొడులు అలర్జీలు, అస్తమాకు కారణం అవుతాయని పేర్కొంటున్నారు.



గత సంవత్సరం నాటిన మొక్కలే వృక్షాలయ్యాయి. పైగా ఇవి అంతా భారీగా పెరిగిన పచ్చదనం మినహా పెద్దగా కలప, పండ్లు నీడ వంటివి కూడా అందవని చెబుతున్నారు. కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఉద్దేశంతో మామిడిపల్లి చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్ వరకు ఎత్తుగా పెరిగిన కొమ్మలను తొలగించారు. మరికొన్నిచోట్ల ఏపుగా పెరిగాయి. మరి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

దేవి నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలో ప్రతి స్థాపించిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు దంపతులు, ఏఆర్‌పి క్యాంప్ గ్రామంలోని దేవి మండపంలో ప్రత్యేక పూజలు శుక్రవారం నిర్వహించారు. మండలం మంగల్ పాడ్ గ్రామంలోని బాలా త్రిపుర సుందరి దేవి ఆలయం సమీపాన ప్రతిష్టించిన దుర్గాఅమ్మవారిని ఎడపల్లి మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిల్లా రామ్మోహన్ దర్శించుకున్నారు. కార్యక్రమంలో మంగళ్ పాడ్ దేవి అమ్మవారి మండపాల నిర్వాహకులతో పాటు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

సాలంపాడ్ క్యాంప్‌లో అన్నదానం

బోధన్ : సాలూర మండలం సాలంపాడ్ క్యాంప్ గ్రామంలో దేవి నవరాత్రులను పురస్కరించుకుని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

కుంకుమార్చన..

పోతంగల్ :మండలంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఆఖరి రోజు కుంకుమార్చనను నిర్వహించారు. మహిళా సుమంగలులు పూజలో పాల్గొని కుంకుమార్చన చేశారు. అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

18న రైతు సదస్సును విజయవంతం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈనెల 18న జరిగే రైతు సదస్సును విజయవంతం చేయండి అని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఎన్ ఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, వాటి అభివృద్ధి అనే అంశంపై అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నీలం రామచంద్రయ్య భవన్‌లో రైతు సదస్సు నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల ఫలితంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో పడుతుందని తెలిపారు. వ్యవసాయ రంగానికి కేటాయిస్తున్న నిధులు అరకొరగా మాత్రమే ఉన్నాయని అన్నారు. స్వామినాథన్ సూచనల ప్రకారం పెట్టుబడులపై 50 శాతం ధరలు ఇవ్వాలని అన్నారు. వ్యవసాయంతో పాటు గొర్రెలు, మేకలు, చాపల పెంపకం దార్లు తదితర రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహాలు తగ్గుతున్నాయని తెలిపారు. వారందరికీ సబ్సిడీతో కూడిన రుణాలు అందించి ప్రోత్సహించాలని అన్నారు. ఈ సదస్సుకు అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు వీ. కోటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య హాజరవుతారని అన్నారు. ఈ సదస్సుకు అధిక సంఖ్యలో రైతులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎర్రన్న, టీ. కృష్ణగౌడ్, బి.సాయిలు, సహాయ కార్యదర్శి చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐకేఎంఎస్ నాయకులు

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

- రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి
- రూ.2లక్షల పార్టీ ప్రమాద బీమా చెక్ అందజేత



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

పార్టీ సభ్యత్వం కలిగిన బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త గొడికే రమేష్ కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా(ఇన్సూరెన్స్) ద్వారా రూ.2లక్షల విలువగల చెక్కు మంజూరు అయ్యింది. శుక్రవారం వేల్పూర్‌లోని తన స్వగృహంలో మృతుడు గుడికే రమేష్ సతీమణి గొడికే రజితకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు కేసీఆర్ పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్తలకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే వారి కుటుంబానికి అండగా ఉండటానికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించారన్నారు. రాష్ట్రంలో 60 లక్షల పైచిలుకు మంది బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. ఇప్పటికీ నియోజకవర్గంలో ప్రమాదవశత్తు మృతి చెందిన 45 మందికి పైగా కార్యకర్తల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున పార్టీ ప్రమాద బీమా చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నాగధర్ రెడ్డి, జిల్లా నాయకులు రాములు, పడగల్ సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, నాయకులు రాజకుమార్, మాజీ ఎంపిటీసి శ్యామ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత కమ్మర్‌పల్లి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో గ్రీన్ ఫీల్డ్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో నిర్వహించిన కీర్తి శేషులు ఈర్నాల అక్షయ్ మెమోరియల్ కప్ సీజన్-4 లో విజేతగా కమ్మర్‌పల్లి జట్టు నిలిచింది. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో కమ్మర్‌పల్లి జీసీసీ జట్టు, మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ జట్టు పోటీ పడ్డాయి. కమ్మర్ పల్లి జీసీసీ జట్టు నాలుగు పరుగుల తేడాతో విజయం సాధించింది. విజేత జట్టుకు రూ. 20వేల నగదు బహుమతి, రన్నర్ జట్టుకు రూ.10వేల నగదు బహుమతిని కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఈర్నాల గంగాధర్, చిటికేసి రఘు, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు



విజేత జట్టు

కారు అదుపు తప్పి పలువురికి గాయాలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగారం తండా శివారులోని అటవీ ప్రాంతంలో శుక్రవారం ఒక కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంటలో పడి నలుగురికి గాయాలైనట్లు ఎస్ హెచ్ ఓ మనోజ్ కుమార్ తెలిపారు. కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన దొంతుల రాజేష్ తన భార్య సృజన, పిల్లలు కృషల్, తన్విలతో కలిసి కారు లో వస్తున్నారు. గంగారాం తండ శివారు దగ్గరికి రాగానే అదుపు తప్పి పక్కనే వున్న గుంటలో పడిపోయిందని ఈ ఘటన లో భార్య పిల్లలకు తీవ్ర గాయాలైనట్లు ఎస్‌హెచ్‌ఓ మనోజ్ కుమార్ తెలిపారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అయన వివరించారు.



అదుపు తప్పి గుంటలో పడిపోయిన కారు

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | అక్టోబర్ 12, 2024 | www.navatelangana.com

కులవృత్తుల సంక్షేమానికి కృషి చేస్తా

- గౌడ కులస్తులకు కాటమయ్య కిట్ల పంపిణీ



నవతెలంగాణ-ఆర్మూర్

కులవృత్తుల సంక్షేమానికి కృషి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. పట్టణంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వం గౌడ కులస్తుల రక్షణకు అందిస్తున్న కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్, ఎక్సైజ్ సీఐ స్టీవెన్ సన్, తదితరులు పాల్గొన్నారు.

దసరా శుభాకాంక్షలు - అర్బన్ ఎమ్మెల్యే

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

నియోజకవర్గ ప్రజలకు నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జగన్మాత ఆశీస్సులతో నియోజకవర్గం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులు, సిరి సంపదలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. విజయాలను అందించే విజయ దశమిగా దసరా పండుగను ఒక్కోచోట ఒక్కో విధంగా దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దసరా రోజున పాలపిట్టను దర్శించి, జమ్మిచెట్టుకు పూజలు చేసి, జమ్మి ఆకును బంగారంలా పరస్పరం పంచుకొంటూ, పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటూ, అలయ్ బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం ఎంతో గొప్ప సంప్రదాయమని తెలిపారు.

మార్కెట్లకు దసరా పండుగ

- కోట్ల రూపాయల వ్యాపారం
- దసరా, బతుకమ్మతో భారీగా కొనుగోళ్లు



నవతెలంగాణ-ఆర్మూర్

పండగ అంటే అందరికీ సంబురమే చిన్న పెద్ద అందరికీ ఉత్సాహమే.. ఆడ, ఈడ ఉన్న కుటుంబీకులంతా ఇల్లు చేరితే ఆ సందడే వేరు. ఉద్యోగ రిత్యా ఎక్కడెక్కడో ఉండే కుటుంబ సభ్యులందరినీ కలిపేది ఈ పండగలే... దసరా వచ్చిందంటే మార్కెట్‌కు కలొచ్చినట్లే...

పండగల నేపథ్యంలో..

మార్కెట్కు పండగ కళ వచ్చింది. దసరా బతుకమ్మ పండగల నేపథ్యంలో దుకాణాలన్నీ కిటకిటలాడుతున్నాయి. వాణిజ్య వ్యాపార సముదాయాలు జనంతో కిక్కిరిసిపోతున్నాయి. ముఖ్యంగా బట్టల దుకాణాలు లేడీస్ ఎంపోరియాలు చెప్పుల దుకాణాలు ఉదయం 10 నుంచి మొదలు పెడితే రాత్రి 10 గంటల వరకు కొనుగోలుదారులతో నిండిపోతున్నాయి. వ్యాపార సముదాయాలు ఉన్న రోడ్లపై జనం రద్దీ విపరీతంగా పెరిగింది. పట్టణంతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు కొనుగోళ్ల కోసం పట్టణానికి వస్తుండడంతో రద్దీ విపరీతంగా పెరిగింది.

అలంకరణ సామాగ్రి సైతం..

మహిళలు పండగ కోసం గాజుల నుంచి మొదలుకొని అలంకరణ సామాగ్రి కొనుగోలు కోసం లేడీస్ ఎంపోరియాల కోసం తరలి వస్తున్నారు. దీంతో లేడీస్ ఎంపోరియాలు మహిళలతో కిటకిటలాడుతున్నాయి. గతంలో కన్నా ఈసారి పండగ కొనుగోలు ఎక్కువగా పెరిగాయని అంటున్నారు. ప్రధానంగా మహిళలు తాము పండగ రోజున ధరించే దుస్తులకు మ్యాచింగ్ అయ్యేట్టుగా గాజులు, బొట్లు, వడ్డాణాలు, హారాలు పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. చెప్పుల దుకాణాల్లో సైతం రద్దీ కనిపిస్తుంది. పండగ పూట కొత్త బట్టలతోపాటు కొత్త చెప్పులు ధరించడం ఆనవాయితీగా వస్తుంది.

దుస్తుల దుకాణాలలో రద్దీ..

బతుకమ్మ పండుగకు మహిళలు దసరా పండుగకు మగవాళ్లు కొత్త బట్టలు తొడుక్కోవడం సాంప్రదాయంగా వస్తోంది. పేద మధ్యతరగతి కాకుండా ఉన్నత వర్గాలు కూడా పండుగ కోసం కొత్త బట్టలు కొనుగోలు చేస్తారు. దీంతో డివిజన్ కేంద్రంలో బట్టల దుకాణాలన్నీ జనంతో కిక్కిరిసి పోతున్నాయి. బట్టల దుకాణాలు, షాపింగ్ మాల్స్, రెడీమేడ్ బట్టల అమ్మకం కోసం దుకాణాలు కంపెనీల అన్నీ కలిపి దాదాపు 500 వరకు ఉన్నాయి. రెడీమేడ్ వ్యాపారం కూడా భారీగా పెరిగింది. పిల్లలతో పాటు మగవారు చాలామంది రెడీమేడ్ దుస్తుల కొనుగోలు చేస్తుండడంతో దుకాణాలలో రద్దీ ఎక్కువగా కనిపిస్తుంది. దీంతో వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. మరోపక్క దినసరి కూలి పని చేసుకునే ప్రజలు ఇలాంటి పండుగలు వస్తూ పోతూ ఉన్నాయి, కానీ మా బతుకులు మారడం లేదు అంటున్నారు.

వీధి నాటకాలకు జీవం

మైలారంలో అలరించిన ప్రదర్శన



నాటక ప్రదర్శనలో కళాకారులు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

అంతరించి పోతున్న వీధి నాటకాలకు కొందరు కళాకారులు జీవం పోస్తున్నారు. నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడు రోజులుగా నిర్వహించిన ఎల్లమ్మ నాటక ప్రదర్శన శుక్రవారంతో ముగిసింది. ఎల్లమ్మ, పరశురాముని ప్రదర్శన ప్రజలను అమితంగా ఆకట్టుకుంది. మగవారు స్త్రీల వేషం వెయ్యడం, కళాకారులు పద్యాలు, పాటలు పాడడం అందరినీ అలరించింది. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా నాటకాలు ఉంటుండటంతో చాలా మంది వాటిని చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొందరు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు కళాకారులకు విరాళాలు ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు. నేటి సమాజంలో సెల్ ఫోన్లు, టీవీ, సినిమాలు, సీరియళ్లపై మక్కువ పెరగడంతో వీధి నాటకాలకు అంతకంతకు ఆదరణ తగ్గుతూ వస్తున్న నేపథ్యంలో ఇక్కడి నాటక ప్రదర్శన అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో దార వెంకటి, ముదెలి రాములు, కనుకుంట్ల మహేందర్, సాయిలు, చాకలి నాగయ్య, పోశెట్టి, బాలప్ప, కిష్టయ్య, భూమయ్య, మహేందర్ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిలీం పోటీలకు ఆహ్వానం

- పోలీస్ కమిషనర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

శాంతి భద్రతలు సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని ఆసక్తి గల యువతకు ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ ఐపియస్ శుక్రవారం తెలిపారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిసే విధంగా ఉండే తీసిన (3) ఫోటోలు, తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్ర స్థాయి పోటీల కోసం ఈ నెల 19 సాయంత్రంలోగా కమిషనరేట్ పోలీస్ కార్యాలయంలోని ఎస్‌బిఐ ఇన్స్పెక్టర్ లేదా పోలీస్ పిఆర్ఓకి అందజేయాలని పేర్కొన్నారు. షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు. 10 ఎక్స్ 8 సైజ్ ఫొటోలను షార్ట్ ఫిలింను పెన్ డ్రైవ్ లో పూర్తి వివరాలతో అందజేయాలని తెలిపారు. కమీషనరేటు స్థాయిలో ఎంపిక అయిన మూడు షార్ట్ ఫిలింలను, ఫొటోలను రాష్ట్ర స్థాయి పోటీలకు రాష్ట్ర డిజిపి ఆఫీస్, హైదరాబాద్‌కు పంపిస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 9440001827 నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

పేదింటి విద్యార్థికి టీచర్ ఉద్యోగం

- స్కూల్ అసిస్టెంగా నాగనూరి విజయ్‌కుమార్

నవతెలంగాణ-ఎడపల్లి



మండలంలోని బాపునగర్ గ్రామానికి చెందిన పేదింటి విద్యార్థి ఇటీవల డీఎస్సీ పరీక్షలు రాసి టీచర్ ఉద్యోగం సాధించారు. అమ్మానాన్న, అన్నయ్య రాజశేఖర్ సహకారంతో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని పట్టుదలతో రేయి పగలు కష్టపడి చదివారు. చివరికి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించారు. బయలాజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగం పొందారు.

పట్టుదల కృషితో ఉద్యోగం సాధించా
నాగునూరి విజయ్ కుమార్

ఒకటవ తరగతి నుండి ఐదో తరగతి వరకు స్వ గ్రామంలో చదివి, ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు జైతపూర్ ఉన్నత పాఠశాలలో చదివి ఉత్తమ మార్కులు సాధించా. రాత్రి పగలు కష్టపడి చదివి ఎస్సీ కేటగిరీలో మూడవ ర్యాంకు సాధించాను. బయలాజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యా.

బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంలోని 11 వ వార్డు బీడీ కాలనీ సమీపంలో శుక్రవారం నాడు ఫేమస్ బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌ను మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు ముజీబ్, జలీల్ లకు అభినందనలు తెలిపారు. క్రీడాకారులకు ఎల్లారెడ్డిలో బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నీలకంఠం,తిరుపతి, పోచయ్య,ఇంతియాజ్, డిఎస్పి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-ఆర్మూర్

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి శుక్రవారం పట్టణానికి చెందిన సిపి రాజశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల ఆయన తండ్రి మృతిచెంగా నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్, పోలా సుధాకర్, శ్రీరామ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంగడి రోజు కంటి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-ముప్కాల్

ప్రతి మంగళవారం ముప్కాల్ మండల కేంద్రంలో కొనసాగుతున్న అంగడి బజార్ (సంత) వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తామని లయన్స్ క్లబ్ సభ్యులు కట్ట మహేష్ యాదవ్, కొమ్ముల నర్సయ్య శుక్రవారం తెలిపారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు వైద్య పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మండల కేంద్రం తో పాటు మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కరెంట్ సేవలన్నీ యాప్‌లోనే

- 19ఫీచర్లతో యాప్
- ఇందులోనే అన్నిరకాల ఆన్‌లైన్ సేవలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వినియోగదారులకు మరింత చేరువై సాంకేతిక పరంగా మరిన్ని అంశాలు జోడించి టీజీఎస్పీడీసీఎల్ యాప్‌ను రూపొందించారని, వినియోగదారుల సౌకర్యార్థం 19 ఫీచర్లతో టీజీఎస్‌పీడీసీఎల్ యాప్ ఉందని సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్. రవీందర్ తెలిపారు.

రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్

ఎక్కడైనా ఎటువంటి సంఘటన జరిగిన ఇందులో జీపిఎస్ లోకేషన్ ద్వారా వినియోగదారుని ఫోన్‌లోని కెమెరా నుండి ఆ సంఘటను ఫోటో తీసి పంపవచ్చుజ తద్వారా రిపోర్ట్ నేరుగా సంబంధిత అధికారికి వెళ్తుంది. వెంటనే ఆ అధికారి స్పందించి సమస్యను పరిష్కారం చేస్తారు.

కన్స్యూమర్ గ్రీవేన్సెస్

న్యూ కాంప్లైంట్ వినియోగదారునికి సంబంధించిన సమస్యలను నేరుగా ఇందులో పొందుపరచవచ్చును. వారి మీటర్ నెంబర్, సమస్య తాలూకు వివరాలు ఇందులో నమోదుచేస్తే ఆ సమస్యను పరిష్కరించడం జరుగుతుంది. విద్యుత్‌కు సంబంధించిన ప్రతి అంశంపై ఫిర్యాదు చేసుకునే సౌకర్యం ఇందులో ఉందని వివరించారు.

కంప్లైంట్ స్టేటస్

ఫిర్యాదు చేసిన సమస్య స్టేటస్‌ను ఇందులో చూసుకునే సౌలభ్యం ఉందన్నారు.

రీఓపెన్ కాంప్లైంట్

ఫిర్యాదు చేసిన దానిపై సంతృప్తి చెందకపోతే మరల పునరావతం చేసుకునే వీలుందన్నారు.

సెల్ఫ్ రీడింగ్

ఇందులో వినియోగదారులు సెల్ఫ్ రీడింగ్ చేసుకునే వెసులుబాటు కల్పించడం జరిగిందని, ప్రతి నెల వారి విద్యుత్ బిల్లులను స్వయంగా సెల్ఫ్ మీటర్ రీడింగ్ చేసుకోవచ్చన్నారు.

పేబిల్స్

నెల వారి విద్యుత్ బిల్లులను వినియోగదారుల సర్వీస్ నెంబర్ నమోదు చేసుకొని చెల్లించవచ్చు. ఇది చాల సులభం, సౌకర్యవంతం వేగవంతం, సురక్షితం. సమయం ఆదా చేసుకోవచ్చు. కేవలం రెండు నిమిషాల్లో చెల్లించవచ్చు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కటి డిజిటలైజేషన్‌గా మారుతుంది. కనుక ఇలా చెల్లింపుచేయడం శ్రేయస్కరం అని అన్నారు.

బిల్ హిస్టరీ

వినియోగదారులు చెల్లించిన విద్యుత్ బిల్లుల చెల్లింపు గత చరిత్ర ఇందులో చూసుకోవచ్చని, తద్వారా ప్రతి నెల బిల్లు ఎంత వస్తుంది పోల్చుకోవచ్చని అన్నారు. అలాగే విద్యుత్ వినియోగం ఏ నెల ఎంత పెరిగిందని చూసుకోవచ్చని, తద్వారా పొదుపు చేసుకొని బిల్లు తగ్గించుకోవచ్చని తెలిపారు.

ఆన్‌లైన్ పేమెంట్ హిస్టరీ

ఆన్ లైన్ ద్వారా చెల్లించిన తాలూకు సమాచారం ఇందులో ఉంటుందని వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లించిన సమాచారం ఇందులో వినియోగదారులు తెలుసుకోవచ్చని తెలిపారు.

లింక్ ఆధార్, మొబైల్

వినియోగదారుల ఆధార్, మొబైల్ నంబర్లు లింక్ చేసుకోవడం వల్ల విద్యుత్ బిల్లుల ప్రతి సమాచారం ప్రతి నెల ఫోన్‌లకు సమాచారం అందుతుంది. అలా సమాచారం రావడం వల్ల వెంటనే యాప్ ద్వారా బిల్లులు చెల్లించవచ్చని అన్నారు.

డొమెస్టిక్ బిల్ క్యాలిక్యులేటర్

వినియోగదారుల నెల వారి విద్యుత్ వినియోగం తాలూకు మీటర్ రీడింగ్ వివరాలు ఇందులో పొందుపరుస్తే బిల్లు తాలూకు పూర్తి సమాచారం వివరాలు చూపుతుందని తెలిపారు.

కొత్త కనెక్షన్ ఎలా తీసుకోవాలి

కొత్త విద్యుత్ కనెక్షన్ తీసుకోవడానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇందులో పొందు పరిచామని, ఆ వివరాలకు అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

పేరు, లోడ్ మార్పు గురించి

విద్యుత్ మీటర్ పేరు మార్పు గురించి వివరాలు, లోడ్ గురించి వివరాలను ఇందులో ఉన్నాయని, ఇందులోని వివరాల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

పవర్ కంజంప్షన్ గైడ్‌లైన్స్

విద్యుత్ ఉపకరణాలు ఎంత వాడితే ఎంత విద్యుత్ వినియోగం అవుతుందో ఇందులో వివరంగా ఉందని తెలిపారు.

టారిఫ్ డీటెయిల్స్

విద్యుత్ వినియోగం చార్జీల వివరాలు క్యాటగిరీల వారీగా ఇందులో సవివరంగా ఉంటాయని గహ వినియోగదారులు గహేతర వినియోగదారులు పరిశ్రమలు తదితర వివరాలు క్యాటగిరీల వారీగా చార్జీల వివరాలు పొందుపరచడం జరిగిందని తెలిపారు.

ఎనర్జీ సేవింగ్ టిప్స్

ఇంట్లో విద్యుత్ ఉపకరణాలు వాడుతున్నపుడు ఆచరించవలసిన పొదుపు సూచనలు విపులంగా ఉన్నాయని, విద్యుత్ పొదుపు చేయడానికి సూచనలను అనుసరించి విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని కోరారు.

సేఫ్టీ టిప్స్

విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలను వివరించామని, ఎప్పటికప్పుడు వినియోగదారులను అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ అనేది ప్రమాదకరం అని, ప్రతి ఒక్కరు గుర్తించాలని, స్వీయ నియంత్రణ ముఖ్యమని, ఎట్టి పరిస్థితిల్లో స్వంతంగా రిపేర్లు చేయకూడదని ఈ సందర్భంగా కోరారు.

ఫీడ్ బ్యాక్

వినియోగదారులకు అందిస్తున్న సేవల పట్ల ఇక్కడ వారి అభిప్రాయాన్ని పంచుకోవచ్చని, ఇది చాల ముఖ్యం అని అందుకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేసుకొని మరింత మెరుగైనసేవలు అందించేందుకు దోహదపడుతుందని అన్నారు.

మై అకౌంట్

మై అకౌంట్‌లో వినియోగదారుల పూర్తి వివరాలు ఉంటాయని, వారి మీటర్ తాలూకు వివరాలు, తదితర సమాచారం ఉంటుందని అన్నారు.

వినియోగదారుల బిల్లు సమాచారం

వినియోగదారుల బిల్లు తాలుకు సమాచారం ఉంటుందని, ఇందులో వినియోగదారుల సర్వీస్ నెంబర్‌ను నమోదుచేసి బిల్లు వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

వినియోగదారుల పరిధిలోని అధికారి వివరాలు

వినియోగదారుల పరిధిలోని అధికారిని సంప్రదించాలంటే ఇందులో నుండి తెలుసుకోవచ్చని అన్నారు. వినియోగదారులకు ఎటువంటి సందేహాలు ఉన్న మీ పరిధిలోని అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించి నివత్తి చేసుకోవచ్చని అన్నారు. ఇవిధంగా అధికారిని సంప్రదించే అవకాశం చేర్చడం జరిగిందని వివరించారు.

కాంటాక్ట్ అజ్

ఇందులో 24/7 పనిచేసే టోల్ ఫ్రీ నెంబర్లు ఉంటాయని, సమస్యల పరిష్కారం కోసం సంప్రదించి, సమస్యలను పరిష్కరించే వెసులుబాటు ఈ టోల్ ఫ్రీ నంబర్లు 18004250028, 1912లకు ఉందని అన్నారు.

వినియోగదారులు తమ మొబైల్ ఫోన్‌లో టీజీఎస్‌పీడీసీఎల్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకొని మరింత నాణ్యమైన, మెరుగైన సేవలు పొంది సంస్థకు సహకరించి, సంస్థ అభివద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్లపై గంపెడాశలు

- దసరా నుండి అమలుకు శ్రీకారం
- జిల్లాలో 2 లక్షల 45 వేల దరఖాస్తులు
- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయింపు
- పథకాల అమలుకు ప్రత్యేక కమిటీ



నవతెలంగాణ-లింగంపేట్

ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో శ్రీకారం చుట్టనుంది. ఇప్పటికే దసరా నుండి ఇందిరమ్మ ఇళ పథకాన్ని శ్రీకారం చుడతామని ప్రకటించింది. దీంతో ఇల్లులేని పేదలు ఇందిరమ్మ ఇండ్లకోసం గంపెడాలు పెట్టుకున్నారు.

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆర్గారంటీలో మరో గ్యారంటీ అమలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది ఇదివరకే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించిన మార్గదర్శలను విధివిధానాలు రూపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. నిరుపేదలకు బడుగు బలహీన వర్గాలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అనే నినాదంతో ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సాయం చేయడంతో పాటు స్థలం లేని వారికి కూడా స్థలం ఇవ్వనుంది. నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున మంజూరు చేనుండగా జిల్లాలో 4 నియోజకవర్గాలకు 14 వేల ఇల్లు వచ్చే అవకాశం ఉంది దీంతో ఇందిరమ్మ ఇండ్లపై నిరుపేదలు గంపడు ఆశలు పెట్టుకున్నారు.

జిల్లాలో రెండు లక్షల 45 వేల దరఖాస్తు

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సమస్యలను గుర్తించేందుకు రాష్ట్రంలకు అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇందిరమ్మ ఇల్లు విజయవంతం కావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత జనవరి నెలలో ప్రజా పాలన గ్రామసభలను ఏర్పాటుచేసి ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులను స్వీకరించింది.

జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 45. వేల 541ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజాపాలన దరఖాస్తులు వచ్చాయి. కాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గృహ నిర్మాణ శాఖకు ఇందిరమ్మ ఇండ్ల బాధ్యతలు అప్పగించింది. ఇందులో నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున ప్రభుత్వం మొదటి విడత మంజూరు చేయనుంది. ఈ లెక్కన కామారెడ్డి జిల్లాలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గంలో మొత్తం 14వేల ఇండ్లు వచ్చే అవకాశం ఉంది. స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షలు రూపాయలు మంజూరు చేయనున్నారు. స్థలం లేని వారి కోసం ప్రభుత్వం ఖాళీ స్థలం ఇవ్వనుంది త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేయనుంది ప్రజాపాలన దరఖాస్తులను రేషన్ కార్డు ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక చేయనుందని, అదేవిధంగా అమలుకు ప్రత్యేకంగా గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటుచేయడానికి శ్రీకారం చుట్టింది.

పథకాల అమలుకు ప్రత్యేక కమిటీ

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు గ్రామస్థాయిలో అరులైనటువంటి నిరుపేదలను అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామస్థాయిలో మండల స్థాయిలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయబోతుంది. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేసేందుకు ప్రత్యేక సాఫ్ట్వేర్ తో పాటు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలను నియమించనున్నారు. పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది అంగన్వాడి టీచర్ ఒకరిద్దరితో కలిసి 5 గురితో గ్రామ కమిటీని వేయనున్నారు .

మండలం నియోజకవర్గ జిల్లాస్థాయి అధికారులతో ఆ కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. పథకం పకడ్బందీగా అమలు చేయడానికి కమిటీ కీలక పాత్ర పోషించనుంది ప్రస్తుతం గ్రామాల్లో కమిటీలు వేయడానికి శ్రీకారం చుడుతున్నారు.

ఇందిరమ్మ పథకంపై గంపెడు ఆశలు

గతం ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది. 2006లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అమల్లోకి తీసుకొచ్చి నిరుపేదలై వారందరికీ ఇళ్ల నిర్మాణం చేపట్టారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌లో పేరుతో నిర్మాణం చేపట్టిన వారికి బిల్లులు ఇచ్చిన దాఖలాలు లేవు. జిల్లాలో 10 వేల 754 డబుల్ బెడ్‌రూంలను మంజూరు చేసింది. బాన్సువాడ, కామారెడ్డి నియోజకవర్గంలో మాత్రమే కొన్ని డబుల్ బెడ్ రూమ్‌ల నిర్మాణం చేపట్టి పేదలకు అందజేశారు. మిగతా చోట ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. డబుల్ బెడ్ రూమ్‌ల డబ్బులు వస్తాయని నిర్మాణం చేపట్టుకున్న లబ్ధిదారులు డబ్బులు రాకపోవడంతో అప్పులు చేసి భూములమ్ముకున్న దాఖలాలు చాలా ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చింది. అమలుకు శ్రీకారం చుట్టింది గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ పథకంలో ఇండ్ల నిర్మాణం చేపట్టుకున్నారు. అదేవిధంగా దసరా నుండి ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టడంతో లబ్ధిదారులు గంపెడు ఆశలు పెట్టుకున్నారు.

నిర్మాణాలు పూర్తి చేస్తాం

సిద్ధిరాములుజి-ఈఈపిఆర్

జిల్లాలో అర్ధాంతరంగా అంగన్వాడీ భవన నిర్మాణాలు ఆగిన మాట వాస్తవమేనని వాటిని త్వరలో పూర్తి చేస్తామన్నారు ప్రారంభం కాని చోట పనులు ప్రారంభిస్తామన్నారు ఇప్పటికే సంబంధిత కాంట్రాక్టర్లకు అంగన్వాడీ భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించామన్నారు.